క్లుప్తంగా

క్రీడాకారుడిని అభినందించిన కలెక్టర్



వెంకటసాయిని అభినందిస్తున్న కలెక్టర్

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని ఛత్రపతి శివాజీ ఫుట్‌బాల్ క్లబ్ క్రీడాకారుడు రాచూరి వెంకటసాయి జమ్మూ కశ్మీర్‌లో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో మన రాష్ట్ర జట్టు తరఫున పాల్గొన్నాడు. కాగా క్రీడాకారుడు వెంకటసాయిని సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి విమల, ఛత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొమ్మపాల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

మునుగోడు: గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించడంతోపాటు, ప్రమాదకరంగా ఉన్న మూలమలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు సోమవారం ఎంపీడీఓ విజయభాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. కట్ట లింగస్వామి, వరికుప్పల ముత్యాలు తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని..

తిప్పర్తి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని పంచాయతీ కార్యదర్శుల సోమవారం ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నర్సింహస్వామి, హరిచంద్ర, మహేష్,, అరవింద్, వాసు, నరేందర్‌రెడ్డి, ఉపేందర్, శ్రీను, రేణుక, రాధ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా నాగరాజు



కనగల్ : యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్‌గా చర్లగౌరారం గ్రామానికి చెందిన కలకూరి నాగరాజు సోమవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నకిరేకల్ (శాలిగౌరారం): శాలిగౌరారం మండల కేంద్రంలోని ఆకారం 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మంగళవారం మరమ్మతుల కారణంగా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వంగమర్తి 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ట్రాన్స్‌కో ఏఈ శ్రీధర్ తెలిపారు. వంగమర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని వంగమర్తి, మాధారంకలాన్, చిత్తలూరు, ఇటుకులపహాడ్ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు: కల్వకుంట్ల గ్రామానికి చెందిన కమల్ల మధు మునుగోడులో మెకానిక్‌గా పనిచేస్తూ ఇటీవల ప్రమాదానికి గురై మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో మధు కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు మండలంలోని బైక్ మెకానిక్‌లు చందాలు వేసుకుని రూ.41 వేలు పోగుచేసి మృతుడి తల్లిదండ్రులకు సోమవారం అందజేశారు.

అవకతవకలను అరికట్టాలి

మర్రిగూడ : సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలను అరికట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

నల్లగొండ టూటౌన్: ఉపాధ్యాయుల, లెక్చరర్ల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పెద్దల సభలో తన వాణి వినిపిస్తానని టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఎమ్మెల్సీ అభ్యర్థి రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ కొలిపాక వెంకటస్వామి అన్నారు. సోమవారం సీపీఎస్ జిల్లా నాయకులతో మాట్లాడారు. ఖమ్మం-వరంగల్-నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయులు, లెక్చరర్లు తన గెలుపునకు కృషి చేయాలన్నారు.

మద్యం పట్టివేత

మర్రిగూడ : అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తుండగా పోలీసులు దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన శివన్నగూడలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శివన్నగూడకు చెందిన ఐతరాజు శ్రీను అనే వ్యక్తి తన ఇంట్లో బెల్ట్ షాపు నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు సోమవారం దాడులు చేసి సుమారు 6.5లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆయన వెంట సిబ్బంది యాదగిరి, సైదులు, వాహిద్, హుస్సేన్, కిరణ్ తదితరులు ఉన్నారు.

బెల్లం పానకం ధ్వంసం

గట్టుప్పల్ మండలంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం, డీటీఎఫ్ టీం బృందం ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించారు. దేవుడుతండా, రాగ్యతండా, భోజ్యతండ, భీమ్లాతండా, రంగంతండాల్లో నిర్వహించిన దాడుల్లో సుమారు 150 లీటర్ల సారా తయారీకి ఉపయోగించే బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు సిబ్బంది పేర్కొన్నారు.

వరద నీరు మూసీ పాలు !

- వృథాగా పోతున్న చిన్నపాలేరు వాగు నీళ్లు
- చెక్ డ్యామ్‌లు నిర్మిస్తే భూగర్భ జలాలు పెరిగే అవకాశం



తాటికల్ వద్ద ఉధృతంగా పారుతున్న వాగు(ఫైల్)



చందుపట్ల వద్ద పారుతున్న వాగు (ఫైల్)

నకిరేకల్ : ప్రతి ఏటా వర్షాకాలంలో నకిరేకల్ మండలంలోని చిన్నపాలేరు వాగు నీరు వృథాగా పోతోంది. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయంలో కరువులో కూడా ఈ వాగు వెంట ఉన్న బోరు బావుల్లో నీరు పుష్కలంగా దొరుకుతుంది. ప్రత్యేకించి నకిరేకల్ మండలం తాటికల్, చందుపట్ల, మండలాపురం మీదుగా వెళ్తున్న చిన్న పాలేరు వాగులో ప్రతి వర్షాకాలం సీజన్‌లో నీరు వృథాగా పారి మూసీ నదిలో కలుస్తోంది. నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, వేములపల్లి మండలాల మీదుగా ఆసిఫ్ నగర్, రాచకాల్వ, ఏఎమ్మార్పీ కాల్వల వృథా నీటితో చిన్నపాలేరు వాగు పారుతుంది. దాదాపు 60 కిలోమీటర్ల పొడవు నాలుగు మండలాల మీదుగా పారుతున్న ఈ వాగు.. భారీ వర్షాలు కురిసినప్పుడు 30 అడుగుల ఎత్తుపైనే ఉధృతంగా ప్రవహిస్తుంది. వేములపల్లి మండల పరిధిలో మూసీ నదిలో ఈ వాగు కలుస్తుంది. ప్రతిసారి వర్షాలు వచ్చిన సమయంలో ఈ వాగు నీరు వృథాగా పారి మూసీ నదిలో కలుస్తోంది. ఈ వాగుపై ఎక్కడికక్కడే చెక్ డ్యామ్‌లు నిర్మిస్తే వాగు పరీవాహక ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి వేలాది ఎకరాలకు సాగు నీరు అందే అవకాశం ఉంటుంది.

చెక్ డ్యామ్‌లు నిర్మిస్తే..

నాలుగు మండలాల మీదుగా పారుతున్న ఈ చిన్న పాలేరు వాగుపై చెక్ డ్యామ్‌లు నిర్మిస్తే ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు చేకూరుతుంది. నకిరేకల్ మండల పరిధిలో తాటికల్ గ్రామం వద్ద పూర్వ కాలంలో ఆనకట్ట నిర్మించడం వల్ల చందుపట్ల, మంగళపల్లి, మర్రూర్ తదితర గ్రామాలకు ప్రత్యేక కాల్వ ద్వారా చెరువులకు నీరు అందుతోంది. ఈ వాగుపై తాటికల్ వద్ద నిర్మించిన ఆనకట్ట ద్వారా చందుపట్ల గ్రామంలోని రా సముద్రం చెరువు (పెద్ద చెరువు) కూడా ప్రతి ఏడా నిండుతోంది. మంగళపల్లి శివారులో ఒక చెక్‌డ్యాం ఉంది. ఇంకా ఈ వాగుపై 15 వరకు చెక్ డ్యామ్‌లు నిర్మిస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆయా ప్రాంత ప్రజలు చెబుతున్నారు. ఈ వాగుపై అక్కడక్కడ చెక్ డ్యామ్‌లు నిర్మించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

చెక్ డ్యామ్‌లు నిర్మిస్తే రైతులకు ప్రయోజనం



నకిరేకల్ మండలం మీదుగా పారుతున్న చిన్న పాలేరు వాగుపై మూడు చెక్ డ్యామ్‌లు నిర్మిస్తే రైతులకు ఎంతో ప్రయోజనం ఉంటుంది. మంగళపల్లి, తాటికల్, చందుపట్ల గ్రామాల మధ్యలో మూడు చెక్ డ్యామ్‌లు నిర్మించాలి.

–ఇమడపాక లక్ష్మి, మాజీ ఎంపీటీసీ, చందుపట్ల

సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన దీక్ష



మునుగోడు: ప్లకార్డులతో సమగ్రశిక్షా ఉద్యోగులు

తిప్పర్తి : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా సిబ్బంది చేపట్టిన దీక్ష సోమవారం మూడో రోజుకు చేరింది. దీక్షలకు ఎంఈఓ నర్సింహనాయక్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు నామిరెడ్డి మహేందర్ రెడ్డి, యూటీఎఫ్ అధ్యక్షుడు ఆదిమూలం శ్రీనివాస్, బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం టి.అరుణశ్రీ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో కొండయ్య, దాసు, సత్యనారాయణ, బృహిని, పుష్పలత, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: సమగ్ర శిక్షా ఉద్యోగులు మూడు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం కొనసాగింది. దీక్షలకు పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఎస్‌కె.యూసుఫ్‌పాష, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎం.నటరాజు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కస్తూరిబా పాఠశాలల ఉపాధ్యాయులు సంఘీభావం తెలిపారు. చందపాక నాగరాజు, మేడి సావిత్రి, ఐతరాజు రేణుక, వసంత, స్వాతి, ధనమ్మ, రమణ, గీతా, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తు నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఎదుట సమగ్ర శిక్షా ఉద్యోగులు సోమవారం దీక్ష నిర్వహించారు. దీక్షకు ఎంఈఓ కూకుట్ల నరసింహ, పీఆఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కార్యదర్శి నరేష్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు దండు శంకర్, కార్యదర్శి బాజ మురళి, నరసింహ, దేశగాని కృష్ణయ్య, నాగమణి, ఆస్మాబేగం, పుణ్యవతి, పద్మ, రేణుకాదేవి, అఫ్సర్ ఉన్నిసా బేగం, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండలంలోని సమగ్ర శిక్షా ఉద్యోగులు సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షకు ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం ఎంఈఓ బిట్టు శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పాల్వాయి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు, లచ్చిరాంనాయక్, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, కృష్ణయ్య, సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు సైదులు, ప్రధాన కార్యదర్శి జ్యోతి, రమణ, శ్రీశైలం, నాగేంద్రమ్మ, రమావత్ విఠల్, రమేష్ పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాలు

- కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేస్తుంటే ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో నల్లగొండ పట్టణంలో కేవలం ఒక్క రోడ్డు మాత్రమే వేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రీజనల్ రింగ్ రోడ్డు, గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు, నల్లగొండలో యూజీ, సీసీరోడ్లు , సబ్‌స్టేషన్ల శంకుస్థాపన, అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీ పూర్తి చేశామన్నారు. రూ.40 కోట్లతో నర్సింగ్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన, నల్లగొండలో బ్రాహ్మంగారి, లతీఫ్‌సాబ్ గుట్టలకు ఘాట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. తిప్పర్తి కనగల్ మండలాల్లో జూనియర్ కాలేజీల మంజూరు చేసిన ఘనత మంత్రి వెంకట్‌రెడ్డిదే అన్నారు. ఈ సమావేశంలో నీలగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, బొడ్డుపల్లి లక్ష్మి, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, వంగూరి లక్ష్మయ్య, పాశం సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, నాంపల్లి భాగ్య, వంగాల అనిల్‌రెడ్డి, గాలి నాగరాజు, బ్రహ్మానందరెడ్డి, ధనలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనం అమలు చేయాలి



నల్లగొండ టౌన్: వినతి పత్రం అందజేస్తున్న సత్తయ్య, ఆశా కార్యకర్తలు

నల్లగొండ టౌన్: ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య నల్లగొండలోని పానగల్లు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అద్దంకి నరసింహ, అనురాధ, మాధవి, శైలజ, పద్మావతి, సుధారాణి, ధనలక్ష్మి, విమల, జ్యోతి, చంద్రకళ, కల్పన, నాగమణి, మమత, రాణి పాల్గొన్నారు.

చిట్యాల: ఆశా వర్కర్లకు రెండున్నరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పల్స్ పోలియో, ఎల్‌సీడీసీ సర్వే బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ఆశా వర్కర్లతో కలిసి సోమవారం చిట్యాల పీహెచ్‌సీ వైద్యాధికారులు ఈసం వెంకటేశ్వర్లు, సత్యనరేష్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జయమ్మ, సైదమ్మ, పుష్పలత, భాగ్యమ్మ, లక్ష్మి, రేణుక, నీరజ, జయ, పద్మ, లత పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం



తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్: హైదరాబాద్‌లోని సచివాలయంలో నూతనంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించడాన్ని నిరసిస్తూ సోమవారం నకిరేకల్ పట్టణంలో బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాత తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బూత్‌స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి

నల్లగొండ టూటౌన్ : బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించడం కోసం కార్యకర్తలు పని చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బండారు ప్రసాద్ అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని 33, 34వ వార్డుల్లో బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి బూత్ కమిటీలు ప్రతి బూత్‌లో పార్టీని గెలిపించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఎన్నికల అధికారులు దాయం భూపాల్‌రెడ్డి, దోనాల నాగార్జునరెడ్డి, రావిరాల వెంకటేశ్వర్లు, పవన్, విశ్వనాథ్, కృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక

కట్టంగూర్ : మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు పబ్బు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 213, 214 బూత్ కమిటీ అధ్యక్షులుగా కక్కిరేణి సత్యనారాయణ, భూపతి సురేష్‌తో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, నీలం నాగరాజు, పులకరం శంకర్, సట్టు శివ, దోమల ద్రువిన్, సాయిప్రకాశ్‌రెడ్డి, జిల్లపల్లి పరమేష్ ఉన్నారు.

'రామానుజన్ ఒలింపియాడ్' లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఎస్‌పీఆర్ పాఠశాల యాజమాన్యం



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఏకలవ్య పాఠశాల యాజమాన్యం

నల్లగొండ: శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని ఎస్‌పీఆర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. నవంబరు 17న నిర్వహించిన రెండో దశ రామానుజన్ మ్యాథ్స్ 2024 పరీక్షలో పాల్గొన్న పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు 1,2 ర్యాంకులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ భైరెడ్డి హిమవంతరెడ్డి, కరస్పాండెంట్ నన్నూరి రాంరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ కొరివి వరప్రసాద్, ప్రిన్సిపాల్ ఆంథోనిలు తెలిపారు. మొదటి ర్యాంకు సాధించిన ఐ.ప్రహ్లాద శర్మ, ఎస్.జస్విత సాయి, టి.హర్షవర్ధన్‌లను, రెండో ర్యాంకు సాధించిన కె. శ్రీహిత, సీహెచ్.బాలాజి, కె.యాజ్ఞిక్‌రెడ్డిలను వారు అభినందించారు.

రామగిరి(నల్లగొండ): రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ 2024లో నల్లగొండ పట్టణానికి చెందిన ఏకలవ్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి డైరెక్టర్ మారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారన్నారు.

పీహెచ్‌సీ పరిశీలన

తిప్పర్తి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి సోమవారం సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేవిధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డా.ప్రదీప్‌బాబు, స్టాఫ్ నర్స్ పార్వతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



రామగిరి(నల్లగొండ): కేక్ కట్ చేస్తున్న న్యాయవాదులు



నకిరేకల్ : వేడుకల్లో పాల్గొన్న దైద రవీందర్



చిట్యాల : వేడుకల్లో పాల్గొన్న నాయకులు

రామగిరి(నల్లగొండ): కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాది శేపూరి మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు నాంపల్లి నర్సింహ, ఎస్ఆర్.ఠాగూర్, కూకుట్ల రమేష్, బోయిల్ల మధు, అజీమీర్ ఖాన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తాటికల్ శివారులో ఉన్న లయన్స్ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నేత దైద రవీందర్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, కృష్ణారెడ్డి, యూసఫ్, రాజశేఖర్, సతీష్, మహేష్ పాల్గొన్నారు.

చిట్యాల: సోనియాగాంధీ జన్మదిన వేడుకలను చిట్యాల మండలంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ శేపూరి యాదయ్య, వనమా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య కేక్ కట్ చేశారు. వడ్డె భూపాల్‌రెడ్డి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, సట్టు సత్తయ్య, భారత్, అచ్చాలు, మట్టిపల్లి శ్రీను, రాంరెడ్డి, నర్సింహ, సమద్, సత్తి, గణేశ్ ఉన్నారు.

నకిరేకల్ (శాలిగౌరారం): సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శాలిగౌరారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ నేతృత్వంలో వేర్వేరుగా జరిగాయి. డీసీసీ ప్రధాన కార్యదర్శి గూని వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ తాళ్లూరి మురళి, వైస్‌చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేశ్, మారం వేణుగోపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, భూపతి అంజయ్య, నోముల జనార్దన్, అల్లి సైదులు, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి మండల కేంద్రంలో..

తిప్పర్తి : సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పల్లే ఎల్లయ్య, సురేష్, రమేష్‌రెడ్డి, వి.గిరి, శ్రీనివాస్‌రెడ్డి, జి.సైదులు, గుండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మండడి రాంచంద్రరెడ్డి, నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, జగాల్‌రెడ్డి, హఫీజ్, కరీముల్లా, రాయల శ్రవణ్ తదితరులున్నారు.

మర్రిగూడ : సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



తిప్పర్తి : కేక్ కట్ చేస్తున్న నాయకులు



మర్రిగూడ మండల కేంద్రంలో..



కనగల్ మండల కేంద్రంలో..

కొనసాగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీలు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీ, చెక్కు అందజేస్తున్న గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ: ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరుగుతున్న నల్లగొండ ప్రీమియర్ లీగ్ సీజన్–5 క్రికెట్ పోటీల్లో భాగంగా సోమవారం రెండో రౌండ్ పోటీలను కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ ప్రారంభించారు. అనంతరం ప్రతిభ చూపిన క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కింద మెమెంటో, చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నల్లగొండ మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, ముత్తినేని నాగేశ్వరరావు, బోనగిరి ప్రభాకర్, శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, కోమటిరెడ్డి శేఖర్ రెడ్డి, కంచర్ల ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

దూర విద్యలో చదివి.. నాలుగు ఉద్యోగాలు సాధించి..



మాలి లావణ్య

నల్లగొండ టూటౌన్ : ఏళ్ల తరబడి కోచింగ్ తీసుకుంటూ ఉద్యోగం సాధించలేనివారు ఎందరో ఉన్నారు. అలాంటిది ఒక సాధారణ గృహిణి నాలుగు నెలలు కోచింగ్ తీసుకుని నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. నల్లగొండ పట్టణంలోని పెద్దబండకు చెందిన మాలి లావణ్య మొదట గత జూలైలో గురుకులం టీజీటీ (హిందీ), పీజీటీ (హిందీ) ఉద్యోగాలు ఒకేసారి సాధించింది. అదేవిధంగా డీఎస్సీలో ఉద్యోగం సాధించింది. నాలుగు రోజుల క్రితం ప్రకటించిన టీజీపీఎస్ ఫలితాల్లో గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ (జేఎల్) ఉద్యోగం సాధించింది. లావణ్య పదో తరగతి నల్ల గొండలోని మమత హైస్కూల్‌లో ఇంటర్ నల్లగొండలోని ప్రైవేట్ కాలేజీలో చదివింది. 2003లో పెళ్లి జరిగిన తరువాత చదువుకు బ్రేక్ పడింది. 2017లో దూరవిద్యలో డిగ్రీ, అనంతరం ఎంఏ పూర్తి చేసింది. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం జిల్లాకు చెందిన నగేష్ అనే వ్యక్తి దగ్గర నాలుగు నెలల పాటు కోచింగ్ తీసుకుంది. ఆమె భర్త మాలి శ్రీహరి ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్నారు.

వైభవంగా మహా పడి పూజ



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని సత్కరిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామంలో గల శ్రీపార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయం గుట్ట కింద గల అమ్మవారి ఆలయంలో మహా పడి పూజ మహోత్సవాన్ని సోమవారం సాయి ఆర్‌కేవీ తాంత్రి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చెర్వుగట్టు గ్రామానికి చెందిన గడుసు శశిధర్‌రెడ్డి గురుస్వామి 18వ పడి నారికేళ మండల మహాపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వాములు దుగ్గ రాజశేఖర్‌రెడ్డి, బెల్లి వెంకన్న, మట్టిపల్లి యాదగిరి, మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, బాలకృష్ణ, రాజశేఖర్‌రెడ్డి, రాజు, యాదగిరి, వారాల రమేష్, నర్సిరెడ్డి, నవీన్‌రెడ్డి, వెంకటయ్య, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నకిరేకల్ : మండలంలోని మండలాపురం గ్రామంలో బీల్‌వర్స్ ఈస్టన్ ఆధ్వర్యంలో హ్యాండ్ ఆఫ్ హోం సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు తీగల జాన్‌శాస్త్రీ ప్రారంభించారు. మాజీ సర్పంచ్ దండి నాగేశ్వరరావు, చర్చి పాస్టర్లు వనం ప్రేమ్‌రాజ్, తీగల యేసురత్నం పాల్గొన్నారు.

నకిరేకల్ (శాలిగౌరారం): మండలంలోని గురుజాల గ్రామంలో సోమవారం మల్లారెడ్డి నారాయణ హృదయాలయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణతో కలిసి మాజీ సర్పంచ్ గుండా శ్రీనివాసులు ప్రారంభించారు. మాజీ ఉప సర్పంచ్ ఆలకుంట్ల వెంకన్న, గణేశ్ పాల్గొన్నారు.

కథల పుస్తకం ఆవిష్కరణ

నకిరేకల్ : తాటికల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం చీమ ఉడత కథల పుస్తకాలను ఎంఈఓ మేకల నాగయ్య ఆవిష్కరించారు. ఆరో తరగతి విద్యార్థులు చీమ ఉడత అనే రెండు పాత్రలపై విభిన్న కోణాల్లో ఇరవై కథలు రాయడం అభినందనీయమన్నారు. ఈ కథలను రాసిన పుస్తక సంపాదకుడు సాగర్ల సత్తయ్యను ఎంఈఓ అభినందించారు. ఉపాధ్యాయులు తిరుమలయ్య, హరీష్‌చంద్ర, రాములు, వెంకట్‌రెడ్డి, కోటయ్య, పద్మ పాల్గొన్నారు.

సైన్స్ పరికరాలు అందజేత

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో సోమవారం దివీస్ పరిశ్రమ యాజమాన్యం మండలంలోని పది జిల్లా పరిషత్ పాఠశాలలకు సంబంధించిన రూ.17 లక్షల విలువ గల సైన్స్ బోధన పరికరాలను హెచ్‌ఎంలకు అందజేశారు. ఎంఈఓ సైదానాయక్, పరిశ్రమ ప్రతినిధులు ఎస్.సాయికృష్ణ, బి.గోపి, హెచ్‌ఎంలు జి.మాధవి, శ్రీనయ్యచారి, బి.వెంకట్‌రెడ్డి, ఎ.వెంకట్‌రెడ్డి, లుఖేందర్‌రెడ్డి, ఖైసర్ సబీహా, భిక్షంరెడ్డి పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

కనగల్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆ రోగ్య కేంద్ర పరిధిలో సోమవారం స్టేట్ ఎల్‌సీ డీసీ మానిటర్ డాక్టర్ ప్రదీప్‌కుమార్, పీఎంఓ భగవాన్ నాయక్, డీపీఎంఓ హనీఫ్ కుష్ఠు వ్యాధిపై ఇంటింటి సర్వేను పరిశీలించా రు. డాక్టర్ రామకృష్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.